హే పార్వతీనాథ! కైలాసశైలాగ్రవాసా! శశాంకాగ్రమౌళీ!

ఉమాదేవతోల్లాసితవ్యాంగభాగా! శ్రితానందదాయి శ్మితాపాంగా!

భస్మీకృతానంగ! గంగాధరా! సర్వసంతాపహారా! హరా! (శివా! సదాశివా!)

నీవున్నచందంబు నేనెంత యూహింపగావచ్చు!

వేదమ్ములున్నీవ! వాదమ్ములున్నీవ! ధైర్యంబులున్నీవ!

మర్మంబులున్నీవ! సర్వంబునున్నీవ!

నీవెన్కనైనట్టి దాసుండనైనట్టి నన్నున్ దయాళుండవై ప్రీతి రక్షింపవే!

తప్పు సైరింపవే దేవ! మన్నింపవే దేవదేవా! మహాదేవదేవ! నమస్తే నమస్తే నమః

www.telugulyrics.org



Contributed By: Satyam Changavalli